క్లుప్తంగా

పులి శ్రీనివాస ప్రసాద్‌కు ఐకాన్ అవార్డ్


ఢిల్లీలో అవార్డు అందుకుంటున్న పులిశ్రీనివాస ప్రసాద్

కంభం: వివిధ సంస్థలను వేదికగా చేసుకొని గత 35 ఏళ్లుగా సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న పట్టణానికి చెందిన స్పందించే హృదయాలు ట్రస్ట్ చైర్మన్ పులి శ్రీనివాసప్రసాద్‌కు ఇంటర్నేషనల్ ఐకాన్ అవార్డు దక్కింది. ఆదివారం ఢిల్లీలో బ్రాండ్‌మన్ ఇండియా, ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ మల్టీమీడియా సిస్టమ్స్ వారు సంయుక్తంగా నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో తెలుగు సినీనటి సుధాచంద్రన్ చేతుల మీదుగా పులి శ్రీనివాస ప్రసాద్ అవార్డును అందుకున్నారు. అవార్డు గ్రహీతను పలువురు అభినందించారు.

నూర్‌బాషా సంక్షేమ సంఘ మండలాధ్యక్షునిగా పీరయ్య

కొమరోలు: రాష్ట్ర నూర్‌బాషా/దూదేకుల బీసీ ముస్లిం సంక్షేమ సంఘం మండలాధ్యక్షునిగా అంబవరపు పీరయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు షేక్ మీరావలి తెలిపారు. జాయింట్ సెక్రటరీగా భీమునిపాటి పీరయ్య, కోశాధికారిగా ఎం.చెంచయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని తెలిపారు.

అబాకస్‌లో సత్తా చాటిన స్పందన విద్యార్థులు

రాచర్ల: అబాకస్, వేదిక్ మాథ్స్ రాష్ట్ర స్థాయి పోటీల్లో స్పందన స్కూల్ విద్యార్థులు సత్తాచాటారు. ఆదివారం విజయవాడలో నిర్వహించిన అబాకస్, వేదిక్ మాథ్స్ రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షల్లో రాచర్ల స్పందన స్కూల్ విద్యాసంస్థల విద్యార్థులైన షేక్ నజీర్ బాష అబాకస్ జూనియర్ లెవెల్-1లో మొదటి స్థానం సాధించగా, షేక్ సమీర్ వేదిక్ మ్యాథ్స్ లెవెన్-2లో ద్వితీయ స్థానాన్ని సాధించినట్లుగా స్పందన స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల సుధీర్‌కుమార్ రెడ్డి తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ మేమెంటో, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ విజయానికి కారణమైన పాఠశాల ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఈవీఎంలపై అవగాహన

పుల్లలచెరువు: ప్రతి ఓటరు ఈవీఎంలపై అవగాహన కలిగి ఉండాలని సెక్టార్ అధికారి ఇందిరాప్రసాద్ అన్నారు. ఆదివారం స్థానిక బీసీ కాలనీలో ఈవీఎంలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఇందిరాప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఓటు ఎలా వేయాలి, తమ వేసిన ఓటు గుర్తు వీవీ ప్యాడ్స్ ద్వారా నిర్ధారించుకోవాలని తెలిపారు. వీఆర్వో వెంకట సుబ్బయ్య, సిబ్బంది సరోజ్‌బాబు, బ్రహ్మయ్య, తులసీబాయ్, నాయకులు జానికిరఘు, లక్ష్మీనారాయణ, గురునాథం పాల్గొన్నారు.

ఆటో.. కారు ఢీకొని పలువురికి గాయాలు

దర్శి: ఆటో, కారు ఢీ కొని ఆటోలో ప్రయాణిస్తున్న పోతవరం గ్రామానికి చెందిన ఆరుగురికి గాయాలైన సంఘటన కురిచేడు రోడ్డులో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఎస్. వెంకటేశ్వర్లు, బి. వెంకటప్పయ్య వారిని వెంటనే దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గాయాలైన వారిలో ముగ్గురు ఇంటర్ విద్యార్థులున్నారు.

టీడీపీవి చీప్ ట్రిక్స్

యర్రగొండపాలెం : టీడీపీ వాళ్లవి చీప్ ట్రిక్స్ అని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పై తప్పడు ఆరోపణలు చేయడం తగదని ఆదివారం ఆయన కార్యాలయం విడుదుల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. యర్రగొండపాలెంలో మంత్రి కనుపడుట లేదని వెలసిన పోస్టర్లపై నేతలు స్పందించారు. వైఎస్సార్ సీపీలోని ఒక వర్గం ఏర్పాటు చేసిందని ప్రచారం చేయడాన్ని ఖండించింది. మంత్రిగా, స్థానిక ఎమ్మెల్యేగా గత నాలుగున్నరేళ్లుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. కొండపి సమన్వయకర్తగా మంత్రి వెళ్లిన తరువాత యర్రగొండపాలెం సమన్వయకర్తగా తాటిపర్తి చంద్రశేఖర్ ను పార్టీ అధిష్టానం నియమించిందని, ఆయన అన్ని కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

అర్థవీడు(కంభం): అనుమానస్పద స్థితిలో ఓ మహిళ మృతి చెందిన సంఘటన అర్ధవీడులో ఆదివారం రాత్రి వెలుగుచూసింది. వెంకటలక్ష్మమ్మ(58) శుక్రవారం శివరాత్రి పండుగ రోజు సాయంత్రం ఇంట్లో నుంచి బయటకు వెళ్ళింది. మరుసటి రోజుకు తిరిగి ఇంటికి రాక పోవడంతో ఆమె కోసం వెతకడం ప్రారంభించారు. ఆదివారం రాత్రి స్థానిక ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో నిర్మాణంలో ఉన్న ఓ ఇంటి వెనుక అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉంది. మృతురాలి ఒంటి పై బట్టలు లేకుండా ఉండటం , మృత దేహం ఉన్న ప్రదేశాన్ని బట్టి చూస్తే పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పూర్తి విషయాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.

కదనోత్సాహం


గొట్లగట్టు నుంచి సిద్ధం సభకు వెళ్తున్న పార్టీ కార్యకర్తలు


కంభాలపాడులో జెండా ఊపి వాహన శ్రేణిని ప్రారంభిస్తున్న మాజీ ఎంపీపీ నరసింహారావు


కురిచేడు: సిద్ధం సభకు బయలుదేరుతున్న బస్సులు, ప్రజలు


కొర్రపాటి వారి పాలెం నుంచి సిద్ధం సభకు తరలి వెళుతున్న నాయకులు


కొమరోలు : కొమరోలు: సిద్ధం బస్సు యాత్ర ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు


ఉల్లగల్లు నుంచి తరలి వెళుతున్న ప్రజలు


దొనకొండ నుంచి సిద్ధం సభకు తరలిన నాయకులు


పుల్లలచెరువు నుంచి తరలివెళుతున్న కార్యకర్తలు

బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం లోని మేదరమెట్ల సమీపంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సిద్ధం' ఎన్నికల శంఖారావ సభకు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సీఎం వైఎస్ జగన్ అభిమానులు కదనోత్సాహంతో తరలివెళ్లారు. పశ్చిమ ప్రకాశంలోని మార్కాపురం, గిద్దలూరు, యర్రగొండ పాలెం, దర్శి నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, కేపీ నాగార్జునరెడ్డి, ఇన్‌చార్జిలు తాటిపర్తి చంద్రశేఖర్, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ఆధ్వర్యంలో వేలాది మంది సభకు హాజరయ్యారు.

- మేదరమెట్ల వద్ద సిద్ధం' సభకు వేలాదిగా హాజరైన వైఎస్సార్ సీపీ శ్రేణులు
- మార్కాపురం, గిద్దలూరు, దర్శి, వైపాలెం నియోజకవర్గాల్లో సందడి


గొట్లగట్టు నుంచి బయలు దేరుతున్న పార్టీ శ్రేణులు

మార్కాపురం/పొదిలి రూరల్/కొనకనమిట్ల: మార్కాపురంలో వైఎస్సార్ సీపీ కార్యకర్తల వాహన శ్రేణిని నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు జెండా ఊపి ప్రారంభించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఏఎంసీ చైర్మన్ షంషీర్ అలీబేగ్, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్.ఇస్మాయిల్, వైస్ చైర్మన్ 2 అంజమ్మ శ్రీనివాసులు, ఏఎంసీ మాజీ చైర్మన్లు గుంటక సుబ్బారెడ్డి, గొలమారి శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లతో పాటు బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పీఎల్పీ యాదవ్, డైరెక్టర్లు మగ్బూల్ బాషా, రంగస్వామి గౌడ్,పట్టణ వైఎస్సార్ సీపీ యూత్ అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి, యార్డు వైస్ చైర్మన్ మురళి, గుంటక వెంకటరెడ్డి, ఎంపీపీ బండి లక్ష్మీదేవి కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ అరుణా చెంచిరెడ్డి, జెడ్పీటీసీ బాపన రెడ్డి, కౌన్సిలర్లు, తర్లుపాడు మండల ప్రజాప్రతినిధులు, నాయకులు తరలివెళ్లారు.

సిద్ధం సభలతో ప్రతి పక్షాల గుండెల్లో గుబులు

వైఎస్సార్ సీపీ సిద్ధం సభలకు హాజరవుతున్న జనాన్ని చూసి టీడీపీ, జనసేన నాయకుల గుండెల్లో గుబులు పుడుతోందని ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు పేర్కొన్నారు. సిద్ధం సభకు వెళ్తున్న ఆయన పొదిలిలో ఏర్పాట్లపై స్థానిక నాయకులతో చర్చించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రానున్న 40 రోజుల అత్యంత విలువైన సమయమని, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల గురించి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఆయన వెంట అన్నా కృష్ణ చైతన్య, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కేవీ రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు జి.శ్రీనివాసులు, పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి కల్లం సుబ్బారెడ్డి, కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు డి.శ్రీనివాసరెడ్డి, నూర్జహాన్ బేగం, వాణిజ్య విభాగం కార్యదర్శి యక్కలి శేషగిరిరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ గుజ్జుల రమణారెడ్డి, మాజీ ఎంపీపీ కె.నరసింహారావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సాయిరాజేశ్వరరావు, ఉడుముల గురువారెడ్డి, గూడూరి వినోద్, గౌసియా, జాకీర్, యర్రం వెంకటరెడ్డి, పులిగొర్ల శ్రీనివాసులు, బండి అశోక్, గుంటూరు నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనకనమిట్ల మండలం నుంచి భారీగా ఎమ్మెల్యే అన్నా రాంబాబు, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి పర్యవేక్షణలో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి, సొసైటీ చైర్మన్‌లు కామసాని వెంకటేశ్వరరెడ్డి, ఉడుముల కాశిరెడ్డి, మాజీ ఎంపీపీ ఉడుముల రామనారాయణరెడ్డి, మండల పార్టీ సమన్వయకర్త ఉడుముల గురవారెడ్డి, పార్టీ యూత్ కన్వీనర్లు సైకం రమణారెడ్డి, చలమారెడ్డి, మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు గోనుగుంట్ల శ్రీనివాసులు ఆద్వర్యంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు తరలివెళ్లారు.

గిద్దలూరు రూరల్: మేదరమెట్లలో సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సిద్ధం సభకు గిద్దలూరు సమన్వయకర్త మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఒంగోలు రోడ్డులోని ఆయన అతిథి గృహం వద్ద నుంచి ఆదివారం భారీగా తరలివెళ్లారు. ముందుగా నాగార్జున రెడ్డి బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. గిద్దలూరు నగర పంచాయతీ, రూరల్ పరిధి నుంచి వాహనాలు వెళ్లాయి. వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులు.. జయప్రదం చేసేందుకు సంసిద్ధం కావాలని నాగార్జునరెడ్డి అన్నారు. నియోజకవర్గంలో నుంచి ప్రతి కార్యకర్త సీఎం సభకు తరలివస్తున్నారన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయని అందుకు నిదర్శనమే సిద్ధం సభకు ఇంత పెద్ద ఎత్తున తరలివస్తున్నారన్నారు. సిద్ధం సభకు వస్తున్న ప్రతి ఒక్కరూ క్షేమంగా వెళ్లి తిరిగి రావాల్సిందిగా సూచించారు. నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, వైస్ చైర్మన్ ఆర్‌డీ రామక్రిష్ణ, మాజీ ఎంపీపీ కడప వంశీధర రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు కావేటి ఈశ్వర్ నాయుడు, ఓబులరావు, డాక్టర్ భూమా నరసింహారెడ్డి, నంద్యాల బాలు, శ్రీకాంత్‌రెడ్డి, షేక్ మస్తాన్‌వలి, వెంకటరామిరెడ్డి, శ్రీరాములు యాదవ్, జయరామిరెడ్డి, వై.బాలు, ఆర్యవైశ్య విభాగం నాయకులు మాజీ సర్పంచి కోటా రమేష్, బాదం గోపాల్, దమ్మాల జనార్దన్, పర్ఛూరి నాగేశ్వరరావు, గర్రె వెంకటసుబ్బారావు పాల్గొన్నారు.

రాచర్ల: బాపట్ల జిల్లాలోని మేదరమెట్లలో నిర్వహించిన సిద్ధం సభకు భారీగా నాయకులు, కార్యకర్తలు వెళ్లారు. మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గం సమన్వయకర్త కేపీ నాగార్జున రెడ్డి అధ్వర్యంలో వివిధ మండల నాయకుల సంబంధించిన కార్లల్లో దాదాపు 1800 మందికి సిద్ధం సభకు వెళ్లినట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యేలం మురళీకృష్ణ తెలిపారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి సిద్ధం సభకు బయలుదేరారు.

బేస్తవారిపేట: అద్దంకి మండలం మేదరమెట్లకు సిద్ధం భారీ బహిరంగ సభకు వైఎస్సార్‌సీపీ గిద్దలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం తరలివెళ్లారు. ఆర్టీసీ బస్‌లు, కారులు, లారీల్లో భారీ స్థాయిలో సిద్ధం సభకు బయలుదేరారు. మండలంలోని అన్నీ పంచాయతీల నుంచి నాయకులు, ప్రజాప్రతినిధులు బయలుదేరారు.

కురిచేడు: మేదరమెట్ల వద్ద ఆదివారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి సిద్ధం సభకు మండలం నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు బయలుదేరి వెళ్లారు. జైజగన్, జై బూచేపల్లి అంటూ నినాదాలు చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనరు వైవీ సుబ్బయ్య, జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, సర్పంచ్ కేసనపల్లి కృష్ణయ్య, ఎంపీటీసీలు కానాల శివారెడ్డి, బుల్లం వెంకటనర్సయ్య, ఆవుల లక్ష్మివెంకటరెడ్డి, నాయకులు మేరువ పిచ్చిరెడ్డి, ఎన్వీ నాగిరెడ్డి, షేక్ కాశీం షరీఫ్, వెంకటరమణ, జక్రయ్య, రమేష్, ఇందూరి సుబ్బారెడ్డి, అంకెకృష్ణ, నరసింహ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కొమరోలు: ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని మేదరమెట్ల వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన సిద్ధం భారీ బహిరంగ సభకు ఆదివారం వైఎస్సార్ సీపీ పార్టీ శ్రేణులు భారీ ఎత్తున తరలివెళ్ళారు. బస్సు యాత్రను కొమరోలు జెడ్పీటీసీ సభ్యులు సారె వెంకటనాయుడు జెండా ఊపి ప్రారంభించారు. వెంకటనాయుడు మాట్లాడుతూ లక్షలాది మంది ప్రజలు పాల్గొంటున్నారని తెలిపారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: బాపట్ల జిల్లా మేదరమెట్ల వద్ద జరిగిన భారీ బహిరంగ సభలో పాల్గొనేందుకు మండల వ్యాప్తంగా వైఎస్సార్ సీపీ శ్రేణులు భారీగా మేదరమెట్లకు తరలివెళ్లాయి. యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి తాడిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు గంటా రమణారెడ్డి ఆధ్వర్యంలో భారీగా శ్రేణులు తరలి వెళ్లాయి. ఈ సందర్భంగా గ్రామ గ్రామాల నుంచి ప్రత్యేక వాహనాల ద్వారా కార్యకర్తలు, పార్టీ శ్రేణులు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సభకు తరలి వెళ్లారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు మండలానికి చెందిన ముఖ్యనాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరుల భారీగా తరలివెళ్లారు.

యర్రగొండపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదివారం నిర్వహించిన సిద్ధం సభకు భారీగా కార్యకర్తలు తరలివెళ్లారు. ముందుగా నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ పార్టీ జెండాను ఊపి వాహనాలను ప్రారంభించారు. భోజన సౌకర్యం , నీటి వసతి కల్పించారు. ఎర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాతంకం, దోర్నాల, పెద్దారవీడు మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు ఆయా వాహనాల వెంట వెళ్లారు. జెడ్పీటీసీ విజయభాస్కర్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కె. ఓబుల్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు డి. సుబ్బారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కృష్ణారావు, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్ బాష, మండల సచివాలయ కన్వీనర్ సయ్యద్ జబీబుల్లా, సొసైటీ అధ్యక్షుడు మేడగం వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. త్రిపురాంతకం నుంచి ఎంపీపీ కె.సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయరెడ్డి, పార్టీ కన్వీనర్ ఎస్. పోలిరెడ్డి, సచివాలయ కన్వీనర్ ఎల్లారెడ్డి, గ్రామ సర్పంచ్ పి. వెంకటలక్ష్మీ, మహిళా సంఘం అధ్యక్షురాలు సరలా, జిల్లా యాదవ సంఘ నాయకులు పిచ్చయ్య యాదవ్ ఉన్నారు.

దర్శి: మండలం నుంచి సిద్ధం సభకు వైఎస్సార్ సీపీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. వారికి దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో వాహనాలు తరలించారు. అందరికీ భోజనం, వాటర్ బాటిళ్లు అందజేశారు.

దొనకొండ: దర్శి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, ఇన్‌చార్జి బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఆదేశాల మేరకు మండల ఇన్‌చార్జి కాపా రమణారెడ్డి, మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రజలు తరలి వెళ్లారు. ఏర్పాట్లను నాయకులు పర్యవేక్షించారు.

ముండ్లమూరు: దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఎంపీపీ సుంకర సునీతా బ్రహ్మరెడ్డి, జెడ్పీటీసీ తాతపూడి రత్నరాజు, మండల ఇన్‌చార్జి వెంకటరత్నం, పలు విభాగాల నేతలు నరసింహారెడ్డి, సందిరెడ్డి నరేంద్రరెడ్డి, బిజ్జం సుబ్బారెడ్డి, సూదిదేవర అంజయ్య, బంకా రమణమ్మ నాగిరెడ్డి, వేముల పద్మ జానకి రామయ్య, చింతా శ్రీనివాస రెడ్డి, మేకల వెంకటేశ్వరరెడ్డి, మేడికొండ శేషగిరిరావు, టి. ఇంద్రసేనారెడ్డి, మేడగం వెంకట రమణారెడ్డి, మేదరమెట్ల కోదండరామయ్య, భిక్షాలు రెడ్డి, రవికుమార్‌రెడ్డి, జమ్ముల గురవయ్య, నలగట్ల ఈశ్వరాచారి, అబ్బని అంజిరెడ్డి, ఇరుగుల కొండారెడ్డి, తాతపూడి శాంతకుమార్, కుంటా అచ్చారావు, దుగ్గినేని వెంకట్, నూకతోటి నాగాంజనేయులు , బిజ్జం కృష్ణారెడ్డి, జాష్టి పాల్గన్నారు.

పుల్లలచెరువు: మండలంలోని పలు గ్రామాల నుంచి భారీ కార్యకర్తలు, నాయకులు తరలివెళ్లారు. పుల్లలచెరువులో సీనియర్ నాయకులు, పీఏసీఎస్ డైరెక్టర్ జానకిరఘు జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. సచివాలయ మండల కన్వీనర్ డి. వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు కోటిరెడ్డి, మస్తాన్‌రెడ్డి, వెంకటరెడ్డి, రవణారెడ్డి, శ్రీనివాసరావు, నాయకులు జక్కె వెంకటేశ్వర్లు, శంకర్‌రెడ్డి, వీరారెడ్డి, వెంకటరెడ్డి ఉన్నారు.

తాళ్ళూరు(ముండ్లమూరు): దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో భారీ వాహనాల్లో పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. మండల ఇంచార్జి చిన్నపరెడ్డి మస్తాన్‌రెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తూము వెంకట సుబ్బారెడ్డి, పలు విభాగాల నేతలు, ప్రజాప్రతినిధులు ఐ. వెంకటేశ్వరరెడ్డి, మంచాల ప్రియాంక నాగార్జునరెడ్డి, పోశం మధుసూదన రెడ్డి, గోళ్లపాటి మోషే, కోటా రామిరెడ్డి, షేక్ ఆదాం షరీఫ్, ఐవీ సుబ్బారెడ్డి, విష్ణు, భీమిరెడ్డి నాగమల్లేశ్వరరెడ్డి, జక్కుల రామకృష్ణ, పులిప్రసాదరెడ్డి, జయరామిరెడ్డి, యలమందారెడ్డి, మేకల చార్లెస్ సజ్జన్, ముండా శాంసన్, అనిల్‌రెడ్డి, నాయకులు తరలివెళ్లారు.

వైభవోపేతంగా మహాశివుని రథోత్సవం


త్రిపురాంతకం శ్రీపార్వతి త్రిపురాంతకేశ్వరస్వామి రథోత్సవం


త్రిపురాంతకం శ్రీపార్వతి సమేత త్రిపురాంతకేశ్వరస్వామి


కోలాహలంగా జరుగుతున్న స్వామివారి రథోత్సవం


భరతనాట్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు


రథం లాగుతున్న బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్ రెడ్డి

దర్శి: దర్శి పట్టణంలోని శ్రీ కాశీఅన్నపూర్ణాదేవి సమేత కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి సందర్భంగా జరుగుతున్న వేడుకల్లో భాగంగా ఆదివారం స్వామి వారి రథోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలు రథంలో అలంకరించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారి రథాన్ని లాగి శివనామస్మరణ చేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ...రథోత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

వైభవంగా రథోత్సవం

త్రిపురాంతకం: మహాశివరాత్రి మహోత్సవాల సందర్భంగా శ్రీపార్వతి సమేత త్రిపురాంతకేశ్వరస్వామి వారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వేలాది మంది భక్తజనుల హరనామస్మరణతో ఈప్రాంతమంతా మారుమోగింది. త్రిపురాంతకంలో మహాశివరాత్రి మహోత్సవాలు 6 వ తేదీ నుంచి జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం మహాశివరాత్రి జాగారం రాత్రి స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం జరిగింది. అనంతరం పార్వతి సమేత త్రిపురాంతకేశ్వరస్వామి వార్ల రథోత్సవ కార్యక్రమం వేలాదిమంది భక్తజనులు ముందుంచి నడిపించగా వైభవంగా జరిగింది. ఆలయాల ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఐవీ సుబ్బారావు సభ్యులు, రథోత్సవం ఈఓ చెన్నకేశవరెడ్డి, తహసీల్దార్ రామకృష్ణ శివప్రసాదర్, డిప్యూటీ మెడికల్ ఆఫీసర్ శ్రీనివాసరావు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. సీఐ సుబ్బారావు, ఎస్ఐ సాంబశివయ్య బందోబస్తు నిర్వహించారు.

10వ తరగతి విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

కురిచేడు: బహుజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు మెటీరియల్ ఆదివారం పంపిణీ చేశారు. సంఘం గౌరవ ప్రతినిధి, ముండ్లమూరు పంచాయతీ రాజ్ ఇంజినీరు మొగిలి వెంకటేశ్వర్లు ఆర్థిక సహకారంతో మెటీరిల్‌ను పాఠశాల ప్రిన్సిపాల్ కె.. అహరోన్, భద్రీనాథ్‌ల చేతుల మీదుగా అందజేసినట్లు సంఘం నియోజకవర్గ ప్రతినిధి అట్లూరి రామారావు తెలిపారు. గత 20 సంవత్సరాల నుంచి అంబేడ్కర్ ఆశయాల మేరకు పేద విద్యార్థుల సంక్షేమం కోసం పనిచేస్తున్నామన్నారు. కె. కోటేశ్వరరావు, కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు తగిలి బాలిక మృతి


బాలలాలిత్య మృతదేహం


బాల లాలిత్య (ఫైల్)

కురిచేడు: మిద్దెపై ఆటలాడుకుంటున్న బాలికకు విద్యుత్ తీగలు తగలటంతో షాక్‌కు గురైన పాత కోట బాల లాలిత్య (8) మృతి చెందిన సంఘటన మండలంలోని ఎన్ఎస్‌పీ అగ్రహారంలో ఆదివారం చోటు చేసుకుంది. మృతురాలి తల్లిదండ్రులు భాస్కరరెడ్డి,రాజేశ్వరి సిద్ధం సభకు వెళ్లారు . బాల లాలిత్య సాయంత్రం వేళ ఆటలాడుకునేందుకుకొంతమంది పిల్లలతోకలిసి ఇంటిపైకి ఎక్కింది. ఇంటిపై ఉన్న విద్యుత్ లైను నుంచి తీగలు తగలటంతో విద్యుత్ షాక్ కు గురైంది. వైద్యచికిత్స నిమిత్తం కురిచేడు తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలి తల్లిదండ్రులు సభనుండి వచ్చేపాటికి విగత జీవిగా వున్న బాలికను చూసి కన్నీరు మున్నీరుగా విలపించారు. బాలిక మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతదేహాన్ని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ దర్శి ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి నివాళులర్పించారు. జెడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి, నాయకులు గోగులమూడి లింగా రెడ్డి,లక్కి సుబ్బారెడ్డి, ఎన్వీనాగిరెడ్డి, విద్యుత్‌ఏఈ సుబ్బారెడ్డి, పాతకోట వెంకటేశ్వరరెడ్డి తదితరులున్నారు.

గాయత్రి యజ్ఞంతో దేవతలు సంతోషిస్తారు


యజ్ఞం నిర్వహిస్తున్న నిర్వాహకులు

గిద్దలూరు రూరల్: గాయత్రి యజ్ఞం నిర్వహించడం వల్ల సకల దేవతలు సంతోషిస్తారని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బీఎస్ నారాయణ రెడ్డి అన్నారు. అమావాస్య సందర్భంగా గాయత్రి పరివార్ ఆధ్వర్యంలో పట్టణంలోని గాయత్రిమాత ఆలయంలో ఆదివారం నిర్వహించిన యజ్ఞంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యజ్ఞం వల్ల రుగ్మతలు తొలగి మంచి ఆలోచనల వైపు అడుగులు వేసేందుకు ఇటువంటి దైవీయ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు.

మతోన్మాదాన్ని తుదముట్టించాలి


రజాక్‌ను సన్మానిస్తున్న ఎంపీజే నాయకులు

మార్కాపురం టౌన్: ప్రజలను చైతన్యపరిచి, దేశంలో పేట్రేగుతున్న మతోన్మాదాన్ని తుదముట్టించాల్సిన అవసరం ఉందని ఎంపీజే రాష్ట్ర అధ్యక్షులు షేక్.అబ్దుల్ రజాక్ పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో ఎంపీజే జిల్లా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రజాక్ మాట్లాడుతూ.. దేశంలో రోజురోజుకూ మతోన్మాదం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాల నుంచి ప్రజలను విముక్తులను చేయాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. న్యాయవ్యవస్థ గౌరవాన్ని పెంచాలని, వైద్యం, రేషన్ మాఫియాపై పోరాటం చేయాలని తెలిపారు.

నూతన భవనాలకు ఎమ్మెల్యే అన్నా శంకుస్థాపన


ఎమ్మెల్యే అన్నా రాంబాబును సన్మానిస్తున్న ముస్లింలు

పొదిలి రూరల్: మండలంలోని కాటూరివారిపాలెం సమీపంలో రఫీ మౌలానా ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న మసీద్, మదర్సా, ఉచిత హాస్పిటల్ భవనాలకు ఆదివారం వైఎస్సార్ సీపీ మార్కాపురం సమన్వయకర్త, ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు శంకుస్థాపన చేశారు. ఖురాన్ కంఠస్థం పూర్తి చేసిన 40 మంది విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సామాజికవర్గ విద్యార్థులకు, పేదలకు ఉపయోగపడేలా మంచి పని చేస్తున్న రఫీ మౌలానా, కమిటీ సభ్యులను అభినందనీయులన్నారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువకప్పి సన్మానించారు. ఆయన వెంట మార్కాపురం ఏఎంసీ చైర్మన్ షంషీర్ అలీబేగ్, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి, రబ్బానీ, ఫిరోజ్, ఆక్స్‌ఫర్డ్ అంజిరెడ్డి తదితరులు ఉన్నారు.